# R - 17

## DISTRICT COMMON EXAMINATION BOARD

## సంగ్రహణాత్మక మదింపు - I - 2018 - 2019

## తెలుగు

తరగతి : 5) (గరిష్ట మార్కులు : 50) (సమయం : 2-30 గం॥

| విద్యా ప్రమాణాలు | I | II | | III | IV | V | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| | వినడం - మాట్లాడటం, ప్రశంస | చదవడం | | స్వీయ రచన | సృజనాత్మకత రాయడం | భాషాంశాలు, పదజాలం | |
| | | మౌ | రా | | | | |
| కేటాయించిన మార్కులు | 5 | 5 | 10 | 15 | 5 | 10 | 50 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

విద్యార్థి పేరు .................................................................... క్రమ సంఖ్య ......................

**I) వినడం, మాట్లాడడం. (మౌఖికం) :(5 మార్కులు)**

చింతచెట్టుకు దగ్గరగా పెద్ద ఇల్లు ఉంది. ఆ ఇల్లు పిసినారి పాపయ్యది.. పిల్లికి బిచ్చం పెట్టని పాపయ్యకు ఎవరి పొడా గిట్టదు. ఎప్పుడూ రుసరుసలాడుతూ ముఖం చిట్లించుకుంటూ ఉంటాడు. ఈ విషయం అక్కడ ఆడే పిల్లలకు కూడా తెలుసు. అందుకే పిసినారి పాపయ్య కంటపడకుండా ఆడుకుంటూనే ఉంటారు. ఆ రోజు అదే తంతు. పిల్లల కేరింతలు విన్నాడో లేదో "ఎవర్రా అది. నా చింత చెట్టు కిందే ఆడతారా? ఎంత ధైర్యం మీకు ఉండండి! మీ పని చెప్తాను" అని అరుస్తూ పిల్లల్ని పట్టుకోవడానికి పరిగెత్తాడు.

ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి?

1. పై పేరా చదివితే మీకేమనిపించింది? పాఠం పేరు చెప్పండి?
2. 'పిల్లలకి బిచ్చం పెట్టుట' అంటే ఏమిటో చెప్పండి?
3. పిల్లల్ని చూసి పిసినారి పాపయ్య ఏం చేశాడు? చెప్పండి?
4. మీ ఊరిలో పిసినారి పాపయ్య లాంటివారు ఉన్నారా? ఉంటే ఏం చేశారు చెప్పండి?
5. పై పేరాను మీ సొంత మాటల్లో చెప్పండి?

**II) ధారాళంగా చదవడం -అర్థం చేసుకొని చెప్పడం -రాయడం -మౌఖికం (5 మా॥)**

1. జ్యోతి కాళ్ళతో ఏమేమి పనులు చేసేది చెప్పండి?
2. జ్యోతి [illegible]

[Turn Over...

3. 'జ్యోత్స్న తనకు ప్రత్యేకమైన నేస్తం' అని శాంతి అంది. మీకు కూడా ప్రత్యేకమైన నేస్తం ఉన్నారా! ఉంటే చెప్పండి?
4. 'మనసుంటే మార్గం ఉంటుంది'. అంటే ఏమిటి?
5. పట్టుదల, ఆత్మవిశ్వాసం జ్యోత్స్న లో ఉండటం వలన గొప్ప కళాకారిణి అయ్యింది కదా! మీలో కూడా పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉన్నాయా? వివరించండి.

2. రాతపరీక్ష : (10 మార్కులు)

అ) క్రింది వాక్యాలకు సంబంధించిన గేయ పాదాలను రాయండి. 5

1. తోట మీది ప్రేమతో మేం చిగురాకును కూడా విరువం.

..........................................................................................

2. తోట కళకళలాడుతూ ఉంటే మాకు వేడుకగా ఉంటుంది.

..........................................................................................

3. కనులకు, చెవులకు విందు కలిగించి పంపుతుంది.

..........................................................................................

4. సంతోషంతో కోకిలమ్మ పాట పాడుతుంది.

..........................................................................................

5. పువ్వులు మమ్మల్ని చూసి నవ్వుతున్నాయి.

..........................................................................................

ఆ) 'సహవాసం' పాఠం ఆధారంగా ఎవరు ఎలాంటివారో పట్టికను పూరించండి. 5

| వసంఖ్య | పేరు | ఎలాంటివారు (స్వభావం) |
|---|---|---|
| 1. | పరంధామయ్య | .............................. |
| 2. | నరేశ్ | .............................. |
| 3. | సౌజన్య | .............................. |
| 4. | యాదయ్య | .............................. |
| 5. | హరిత | .............................. |

[ Contd...3

**III) రాయడం, స్వీయరచన. (15 మార్కులు)**

ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి. $6 \times 2^1/_2 = 15$

1. "ఆరు నెలలు సహవాసం చేస్తే వాళ్ళు వీళ్ళవుతారు" అన్న వాక్యానికి అర్థం రాయండి.

2. "ద్రాక్షారామం చూడదగిన ప్రదేశం" ఎందుకో వివరించండి?

3. గోపి గురించి మూడు వాక్యాలు రాయండి.

4. "రైతు మనకు తిండి పెట్టే దేవుడు." దీన్ని నీవెలా సమర్థిస్తావు? వివరించు?

5. ప్రతి దేశానికి ఒక జెండా ఉంటుంది కదా! దీని ప్రాధాన్యం ఏమిటి?

6. "సీతాకోకచిలుకలను చూడడం ఒక అద్భుత దృశ్యం" అని చెప్పిన కవి మాటలను సమర్థిస్తూ మూడు వాక్యాలు రాయండి.

**IV) సృజనాత్మకత (5 మార్కులు):**

1. "సీతాకోక చిలుకలు చూడు ఎన్నో రంగుల రెక్కలు చూడు"... గేయం చదివారు కదా! గేయంలోని పదాలు ఆధారంగా రామచిలుకల గురించి కవిత రాయండి. దాని బొమ్మ గీయండి. $2^1/_2$

**[ Turn Over...**

2. మీరు నిన్నటి రోజున ఏమేం చేశారో దినచర్య రూపంలో రాయండి $2^1/_2$

V) భాషాంశాలు (పదజాలం). (10 మార్కులు) :

అ) క్రింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి. 2 x 1 = 2

1. భారత సవిత్రికి వందనం చేయాలి. ..............................

2. కౌరవ పాండవుల పోరులో ఎందరో వీరులు చనిపోయారు. ..............................

ఆ) క్రింది వాక్యాలను విడదీసి రెండు వాక్యాలుగా రాయండి. 2 x 1 = 2

ఉదా : వ్యాసుడు కాశీ నగరానికి వచ్చి, తపస్సు చేశాడు.

వ్యాసుడు కాశీనగరానికి వచ్చాడు. వ్యాసుడు తపస్సు చేశాడు.

1. ప్రకాశ్ బడికి వచ్చి, గోడమీద వార్తలు రాశాడు.

..............................

2. పిల్లలు బొమ్మలు గీసి, రంగులు వేశారు.

..............................

ఇ) క్రింది వాక్యాలలో గీత గీసిన పదాల స్థానంలో అదే అర్థాన్నిచ్చే మరో పదాన్ని చేర్చి తిరిగి రాయండి. 2 x 1 = 2

ఉదా : పొయ్యి వెలిగించడానికి కట్టెలు లేవు...పొయ్యి మండించటానికి కట్టెలు లేవు.

1. నా బిడ్డ ఆకలి తీర్చావు. ..............................

2. గుర్రాన్ని చెట్టుకు కట్టేసి వెళ్ళారు. ..............................

ఈ) క్రింది పదాలను వరుసక్రమంలో ఉంచి, రాయండి. 2 x 1 = 2

ఉదా : నూర్పిడి, కలుపు, ధాన్యం, నాటు నాటు, కలుపు, నూర్పిడి, ధాన్యం

1. ఇల్లు, పునాది, కప్పు, గోడ ..............................

2. మేఘం, నీరు, ఆవిరి, వర్షం ..............................

ఉ) క్రింది పదాలకు వచనం మార్చి వాటిని సొంత వాక్యాలలో ఉపయోగించి రాయండి. 2 x 1 = 2

1. జెండా ..............................

2. దేశం ..............................